## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల బుధవారం 25 సెప్టెంబర్ 2024 పేజీలు : 4 వెల : 2.00


## పెండింగ్ బిల్లులు త్వరలోనే చెల్లిస్తాం

### అధికారులు అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి




**మన వార్త** బీఆర్ఎస్ హయాంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను త్వరలో క్లియర్‌చేస్తామ మంత్రి సీతక్క తెలిపారు.అభివృద్ధి పనుల్లో అధికారులు వేగం పెంచాలని ఆదేశించారు. సోమవారం సెక్రటేరియెట్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేశ్?కుమార్, కమిషనర్ అనితా రామచంద్రన్, స్పెషల్ కమిషనర్ షఫి ఉల్లా, సెర్ప్ సీఈవో దివ్యా దేవరాజన్?తో కలిసి మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల్లో విభాగాల వారీగా జరుగుతున్న పనుల పురోగతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. శాఖల వారీగా నూతన పనులకు కార్యాచరణ రూపొందించి ప్రారంభించాలని కోరారు. హెచ్ఓడీలతో సమీక్ష అనంతరం డీఆర్ డీఓ, అడిషనల్ డీఆర్డీఓ, డీపీఓలతో మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.గ్రామాల్లో పచ్చదనం, స్వచ్ఛదనం కార్యక్రమానికి కొనసాగింపుగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. పనుల్లో అధికారులు జవాబుదారీగా వ్యవహరించాలని సూచించారు. రాబోయే పది రోజుల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని యజ్ఞంలా కొనసాగించాలని, ప్రజలతోపాటు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం పెంచాలని కోరారు. జిల్లాల్లో ప్రతిరోజూ చేపట్టిన కార్యక్రమాల వివరాలను ఆన్ లైన్ లో ఎంట్రీ చేయాలని పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో స్వచ్ఛతా హీ సేవా విభాగంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేలా కృషి చేయాలని ఆదేశించారు.మంచినీటి సహాయకులకు శిక్షణ..రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో సరికొత్త ఒరవడికి నాంది పలికిందని, ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో మంచినీటి సహాయకులను నియమించి శిక్షణ ఇస్తున్నట్టు చెప్పారు. 15 జిల్లాల్లో 60 ప్రాంతాల్లో శిక్షణ కొనసాగుతుందని, ఈ నెలాఖరులోపు అన్ని గ్రామాలకు సహాయకులను నియమించి శిక్షణ పూర్తి చేస్తామన్నారు. తాగునీటి నాణ్యతతోపాటు, బోర్లు పాడైతే అదే రోజు మరమ్మతులు చేసేలా, పైపులు లీకైతే సరిచేసేలా గ్రామాల్లో మంచినీటి సహాయకులు కృషి చేస్తారని పేర్కొన్నారు.


## హైడ్రా కూల్చివేతలపై ఎంపీ ఈటల సీరియస్



**మన వార్త** హైదరాబాద్ కూకట్పల్లి నల్లచెరువులో హైడ్రా కూల్చివేతల ప్రాంతాన్ని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ పరిశీలించారు. బాధితులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.బుల్డోజర్లతో షెడ్లను కూలగొట్టి కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పేదలనే టార్గెట్ చేసి ప్రభుత్వం హీనంగా ప్రవర్తిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాన్యులకు శని, ఆదివారాల్లో కోర్టులు అందుబాటులో ఉండవని కూల్చివేతలు చేస్తున్నారని సీరియస్ అయ్యారు.

## మంజీరా ఉధృతి

### ఏడుపాయల వనదుర్గ ఆలయం మూసివేత



**మన వార్త** ఏడుపాయల వనదుర్గ ఆలయం మరోసారి మూతపడింది. మంజీరా నది ఉ ధృతంగా ప్రవహిస్తుండటంతో అధికారులు ఆలయాన్ని మూసివేశారు. సింగూరు ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయడంతో భారీగా వరద పోటెత్తింది.వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉండటంతో అమ్మవారి దర్శనాలను నిలిపివేశారు. దీంతో రాజగోపురంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పూజలు కొనసాగుతున్నాయి. భారీ వర్షాలతో ఈ నెలలో ఏడు పాయల ఆలయం మూతపడటం ఇది మూడో సారి.ఈ నెలారంభంలో మెదక్ జిల్లాతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు దంచికొట్టాయి. దీంతో సింగూరు ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. ప్రాజెక్టు గేట్లు ఎత్తివేయడంతో ఆలయం నీటమునిగింది. దీంతో ఎనిమిది రోజులపాటు అధికారులు ఆలయాన్ని మూసివేశిన విషయం తెలిసిందే.


మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

epaper

చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA



## కరీంనగర్ లో స్వచ్ఛతా హి సేవా వారోత్సవాలు



**మన వార్త** కరీంనగర్ జిల్లాలో స్వచ్ఛతా హి సేవా వారోత్సవాల్లో భాగంగా సఫాయి మిత్ర సురక్ష శివార్ కింద కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలో పారిశు ధ్య కార్మికులకు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి మేయర్,కలెక్టర్, అదనపు కలెక్టర్,మున్సిపల్ కమిషనర్ లు ఆరోగ్య కార్డులు, బీమా పత్రాలు, రక్షణ సామగ్రి అందించారు.మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ నగరపాలక సంస్థ తరపున మున్సిపల్ కార్మికులకు బీమా ప్రీమియం చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సుమారు రూ. 4,80,000 కేటాయించామన్నారు. ఔట్ సో ర్సింగ్ కార్మికుల్లో ఎవరైనా చనిపోతే వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడారు. పారిశుద్ధ్య కార్మికులు పనులకు వచ్చేటప్పుడు హెల్త్ కార్డులు వెంట తెచ్చుకోవాలన్నారు. ప్రతి మంగళవారం, గురువారం ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కార్మికులకు సూచించారు. రోడ్లపై చెత్త వేయవద్దని.. తడి , పొడి చెత్తను వేరువేరుగా అందించాలని ఇంటి యజమానులకు చెప్పాలన్నారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ కోవిడ్ కాలంలో పారిశుద్ధ్య కార్మికులు ప్రజలకు ఎంతో సేవ చేశారన్నారు. కంటి పరీక్షతోపాటు అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.



## త్వరలో బ్యాంకర్లతో హైడ్రా భేటీ




**మన వార్త** చెరువుల ఎఫ్టీఎల్, బఫర్ జోన్ల ఆక్రమణలను అడ్డుకునేందుకు హైడ్రా అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తున్నది. ఓ వైపు అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తూనే.. మరో వైపు ప్రజలు ఇటువంటి అక్రమ నిర్మాణాలను కొనవద్దని సూచనలు చేస్తున్నది. ఇండ్లను, ఫ్లాట్లను కొనేందుకు ఎక్కువ శాతం మంది లోన్ల కోసం బ్యాంకులనే ఆశ్రయిస్తారు. ఎంతో కొంత డౌన్ పేమెంట్ చెల్లించి నెల నెలా కిస్తీలు కట్టుకునే వారే ఎక్కువగా ఉంటారు.ఈ నేపథ్యంలో బ్యాంకర్లతో హైడ్రా ఓ సమావేశాన్ని నిర్వహించేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. ప్రభుత్వ స్థలాలు, కుంటలు, చెరువుల సమీపంలో ఉన్న నిర్మాణాలకు బ్యాంకర్లు లోన్లు ఇచ్చే ముందు అన్ని విధాలుగా చెక్ చేసుకునేలా హైడ్రా కమిషనర్ పలు సూచనలు జారీ చేసే అవకాశం ఉంది. ఇప్పటికే కూల్చిన ఇండ్లలో చాలా ఇండ్లు లోన్లపై కొన్నవే ఉన్నాయి.చెరువుల ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో అధికారులు అడ్డదారిలో అనుమతులు ఇస్తుండడం, వాటి ఆధారంగా బ్యాంకర్లు లోన్లు ఇస్తుండడం తలనొప్పి వ్యవహారంలా మారింది. దీంతో ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలకు లోన్లు ఇచ్చేముందే బ్యాంకర్లు పకడ్బందీగా వెరిఫై చేసుకుంటే సమస్యలుండవని హైడ్రా భావిస్తున్నది. చెరువుల సమీపంలో నిర్మాణాలకు బ్యాంకర్లు లోన్లు ఇచ్చే సమయంలో హైడ్రాను సంప్రదిస్తే వారికి ఎన్?వోసీ మాదిరిగా హైడ్రా ఏమైనా ఇస్తుందా? లేక ఇంకేమైనా సమాచారం ఇచ్చే అవకాశం ఉంటుందా? అన్నది బ్యాంకర్ల సమావేశం తర్వాత క్లారిటీరానుంది.అడ్డదారిలో అనుమతులు ఇవ్వడంతో.. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీ, ఆయా మున్సిపాలిటీల అధికారులు అడ్డదారిలో అనుమతులు ఇస్తున్నారు. దీంతోనే ఆయా ఇండ్లను కొంటున్న వారికి ఇబ్బందులు తప్పడంలేదు. చందానగర్ లోని ఈర్ల చెరువు ఎఫ్టీఎల్ లో నిర్మించిన గ్రౌండ్ ప్లస్ త్రీ బిల్డింగ్, గ్రౌండ్ ప్లస్ 4 భవనాలు రెండింటినీ హైడ్రా కూల్చివేసింది.ఈ బిల్డింగులకు జీహెచ్ఎంసీ అధికారులు అప్పట్లో అడ్డదారిలో అనుమతులిచ్చినట్లు హైడ్రా గుర్తించింది. సదరు అధికారులపై కేసులు కూడా నమోదు చేసింది. కానీ, అందులో ఫ్లాట్లు కొందామని బుక్?చేసుకుని డబ్బులు ఇచ్చిన వారే ఇబ్బందులు పాలయ్యారు. ఇక్కడ లోన్ల కోసం దరఖాస్తు చేసుకోగా.. అప్రూవల్?దశలో ఉంది. ఇక మల్లంపేట్ లోని కత్వ చెరువులో కూల్చిన విల్లాల్లో 13 మంది లోన్లు తీసుకునే కొన్నారు. ఇట్ల సామాన్యులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకునేందుకు బ్యాంకర్ల సమావేశం ఉపయోగపడుతుందని హైడ్రా భావిస్తున్నది.అక్కడ సామాన్యులకు తప్పిన లోన్? తిప్పలు..ఇటీవల ఓఆర్ఆర్?పరిధిలో హెచ్ఎండీఏ ఇచ్చిన కొన్ని ఇండ్లు, అపార్ట్?మెంట్లకు దొడ్డిదారిలో అనుమతులు ఇచ్చారంటూ హైడ్రాకు ఫిర్యాదులు వచ్చాయి. దీంతో హైడ్రా విచారణ జరిపి.. ఇచ్చిన అనుమతులు అన్నీ ఎఫ్ టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉన్నట్లు గుర్తించి రీ వెరిఫై చేసి వెంటనే రద్దు చేయాలని హెచ్?ఎండీఏకు లెటర్?రాసింది.దీంతో బ్యాంకు లోన్లకు వెళ్లకముందే గండం నుంచి గట్టెక్కారు. లేకపోతే భారీ స్థాయిలో నష్టపోయేవారే. ఇలాంటి పరిస్థితులు రిపీట్ కావొద్దని హైడ్రా బ్యాంకర్లతో మీటింగ్?పెట్టి వారికి పలు సూచనలు చేయబోతున్నట్టు తెలిసింది.

### దమ్ముంటే పర్మిషన్ ఇచ్చిన వారిపై చర్యలు తీసుకో

## రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్



**మన వార్త** హైడ్రా పేరుతో నిరుపేదల నివాసాలను కూలగొడుతున్న రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. దమ్ముంటే ఆ నిర్మాణాలకు పర్మిషన్ ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకో అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిందేవరు..? నీ కాంగ్రెస్ గవర్నమెంట్ కాదా పర్మిషన్ ఇచ్చింది.. ఇప్పుడు ఏదో పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నావు. పేదోళ్ల కడుపు కొడుతున్నావు. హైదరాబాద్‌లో ఎన్ని చెరువులు మాయం అయ్యాయి..? చెరువులను మాయం చేసింది నీ కాంగ్రెసోళు కాదా..? మొన్న నాగార్జునది కూలగొట్టినవ్.. మరి పర్మిషన్లు ఇచ్చింది నీ కాంగ్రెస్ గవర్నమెంట్ కాదా..? దాన్ని కట్టిందే నీ కాంగ్రెస్ హయాంలో 2007, 2008లో. మేం నోటీసు ఇస్తే ఆయన హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నడు.. కాబట్టి మేం ముట్టలేదు అని కేటీఆర్ గుర్తు చేశారు.ఇక మనం పదేండ్లలో మొత్తం ఆక్రమణలను ప్రోత్సహించామని కాంగ్రెసోళ్లు మాట్లాడుతున్నరు. ఇక ఈ సిపాయిలు వచ్చి కాపాడుతున్నారట. మాట్లాడడానికి ఏమన్న సిగ్గుండాలి. తవ్వ మొత్తం తవ్వ.. తవ్వితే నీ వాళ్లే మొత్తం బయటపడుతారు. కుంభకోణాలు, లంబకోణాలు చేసిందంతా మీ కాంగ్రెసోళ్లే. పట్నం మహేందర్ రెడ్డి గెస్ట్ హౌస్ ఎప్పుడు కూలగొడుతావో కూలగొట్టు.. నీళ్లలో కట్టిండు కదా. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫామ్ హౌస్ కూలగొట్టు. నీకు దమ్ముంటే నీ ఎమ్మెల్యేలు, ఎంపీల అక్రమ నిర్మాణాలు కూలగొట్టు. ఆ తర్వాత పేద వాళ్ల మీదకు రా.. అంతేకానీ వీళ్లకు ఎవడు అండగా లేడు.. ఎవడేం చేస్తడు.. వీళ్లను లాగి బజార్లో వేస్తా అన్నట్టు వ్యవహరించడం సరికాదని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 24. (మన వార్త ప్రతినిధి) :** ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత రాత్రి కురిసిన భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో చాలా చోట్ల నీరు రావడంతో పాటు కొత్త చెరువు అలుగు పారడంతో దానిపై అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వెంటనే మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ మరియు ఇతర అధికారులతో మాట్లాడి, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా , నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సహాయం చేయాలని , అవసరమైన చోట ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు. ఎమ్మెల్యే ఆదేశానుసారం డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నుంచే మహబూబ్ నగర్ కొత్త చెరువు దగ్గర మున్సిపల్ చైర్మన్, కమీషనర్, అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు అలుగు పారుతున్న నీటిని జెసిబి తో లోతట్టు ప్రాంతాలకు తరలించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ జాగ్రత్తగా ఉండాలి అని సందేశాలు పంపించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కమీషనర్ మహేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, మడుగు నాగరాజు, మడుగు శంకర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కృషితో బోర్ వెల్ ప్రారంభించిన 25వ వార్డ్ కౌన్సిలర్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 24( మనవార్త ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీ 25వ వార్డ్ లోని ఎంపవర్మెంట్ సెంటర్ లో కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ పార్టీ రాష్ట్రకార్యదర్శి కూనంనేని సాంబాశివ రావు, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ఆదేశాలతో బోర్ వెల్ కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించిన 25వ వార్డు కౌన్సిలర్ సాహెర బేగం.ఎంపవర్మెంట్ సెంటర్ లో బోర్ వెల్ అవసరం ఉన్నది అని అడిగిన వెంటనే బోర్ వెల్ మంజూరు చేసిన ఎమ్మెల్యే, సాబీర్ పాషాకు వార్డు ప్రజలు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సాహెర బేగం, మాజీ కౌన్సిలర్ మొహ్మద్ యూసుఫ్, బస్తీ పెద్దలు ధర్మయ్య, పెద్దపల్లి. కొమరయ్య, సైండ్ల. బాబు, సైండ్ల రాజు, కటుకూరి ఆనంద్, అబ్దుల్ రెహ్మాన్, రోహిణినాథ్, సరోజ, విజయలక్ష్మి, రమ, హనుమాన్ టెంపుల్ పూజారి జయ ప్రకాష్ శర్మ పూజలు చేసి ప్రారంభించారు.


## అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొత్తగూడెం ఎమ్మెల్యే కోణంనేని



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 24( మనవార్త ప్రతినిధి )**

రుద్రంపూర్ ఏరియాలోని తిలక్ నగర్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని మాట్లాడుతూ, వినాయక చవితి అనేది ఒక బస్తీలో ఒక గ్రామంలో అందరిని కులమత బేధాలు లేకుండా ఐకమత్యంతో కూడుకొని చేసుకునేటువంటి గొప్ప పండుగని ఈ పండుగ తన మన అనే భేదం లేకుండా ఐకమత్యంగా అందరం కలిసి ఉండటం కోసం ఒక పునాదిగా స్వతంత్ర ఉద్యమంలో ఇదొక వేదికగా చేసుకొని రహస్య సమావేశాలు నిర్వహించే వాళ్ళని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ సందర్భంగా లిరుద్రంపూర్ ఏరియా నుండి నూతనంగా ఎస్సై ఉద్యోగం సాధించిన గడ్డం శ్రీకాంత్ గారిని అభినందించారు శాసన సభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఈ సందర్భంగా తల్లి తండ్రులను నేను కోరేది ఒక్కటే అని మి పిల్లలను ఎంత కష్టం అయిన మంచి చదువు చదివించండి,అదే వారి జీవితాన్ని నిలబెడుతుంది అని వారు అన్నారు, వారితో పాటు టిపిసిసి కమిటీ సభ్యులు నాగ సీతారాములు,కొత్తగూడెం డి.ఎస్.పి రెహమాన్ గారు సిఐ రమేష్, ఎస్సై శ్రీనివాస్, సిపిఐ నాయకులు సలిగంటి శ్రీనివాస్, వీరస్వామి, తోటరాజు,ఉత్సవ కమిటీ యూత్ కమిటీ సభ్యులు అజయ్,పవన్,లడ్డు,బిట్టు,రాజేష్,ప్రదీప్,బాలరాజు,వినయ్అరుణ్,రుద్రంపూర్ వాసూలు పాల్గొన్నారు.

## నీట మునిగిన పశువుల దవాఖాన వైద్యానికి ఏర్పడ్డ ఆటంకం



**జహీరాబాద్, సెప్టెంబర్ 24 ( మన వార్త ప్రతినిది టి అశోక్ కుమార్):** భారీ వర్షాల కారణంగా పశువుల దవాఖాన నీటిలో బందీ కావడంతో జంతు పోషకులు, పశు వైద్యులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. ఈ మధ్య కాలంలో కురిసిన వర్షాలకు జహీరాబాద్ నియోజకవర్గం కేంద్రంలో గల పశువుల ఆసుపత్రి చుట్టూ నీరు చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఆసుపత్రికి ఓ పక్క మహీంద్రా పరిశ్రమ ప్రహరీ గోడ, మిగతా చుట్టూ ప్రాంతం గుంతగా ఉండడంతో నీరు నిలిచి చెరువుగా మారింది. దీనితో వైద్య సిబ్బంది తో పాటు పశువుల చికిత్స కొరకు వచ్చే జంతు యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొంతకాలంగా నీరు నిలువడంతో, పెద్ద ఎత్తున దుర్వాసన వస్తుందని పక్కనే ఉన్న బాబు మోహన కాలని ప్రజలు వాపోతున్నారు. వర్షాకాల ప్రభావంతో నానా రోగాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు, కుంటలో నిలిచిన దుర్గందపు వాసన వస్తున్న నీటితో కాలని ప్రజలు భయ భ్రాంతులకు గురి అవుతున్నారు. పురపాలక సంఘం, రెవెన్యూ అధికారులు తగు చర్యలు తీసుకుని దుర్గంధపు నీటిని తొలగించాలని కోరుతున్నారు.

## జైలును సందర్శించిన జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఇంచార్జి జిల్లా కార్యదర్శి



**మహబూబ్ నగర్. సెప్టెంబర్ .24(మన వార్త ప్రతినిధి) :**

రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ మరియు జిల్లా జడ్జి -కం- చైర్మన్ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఇంచార్జి జిల్లా కార్యదర్శి డి ఇందిరా మంగళవారం జిల్లా జైలును సందర్శించారు. అక్కడ ఉన్న భోజన , నీటి వసతి సౌకర్యాలను పరిశీలించి మరియు అక్కడ ఉన్న పరిస్థితులను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు మరియు ఖైదుల వద్దకు వెళ్లి వారితో మాట్లాడుతూ వారి ఆరోగ్య సమస్యల గురించి అడిగి తెలుసుకొన్నారు మరియు వారి కేసులలో అడ్వకేట్స్ ఉన్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఖైదులకు వారి కేసులలో అడ్వకేట్ ను పెట్టుకునే ఆర్థిక స్తోమత లేదంటే లోక్ అదాలత్ ద్వారా ఉచితంగా లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ ను నియమిస్తారు అని తెలియ చేసినారు మరియు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టమ్ వారు లీగల్ ఎయిడ్ కేసులు అవసరమ్మున్న ఖైదిలకు బెయిల్ ఇప్పించుట గురించి కూడా మాట్లాడినారు.

## అక్రమ నిర్మాణాలను అదుపు చెయ్యడంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది పూర్తిగా విఫలం...!

ఎల్బీ నగర్ సర్కిల్ లో అనేకమైన అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి.ఈ అక్రమ నిర్మాణాలు అధికారుల కనుసన్నులో జరుగుతున్నాయి.అక్రమ నిర్మాణాలను అదుపు చెయ్యడంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది పూర్తిగా విఫలం అయింది.ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసిన కూడా నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తున్నారు.వివరాల్లోకి ఎల్బీ నగర్ సర్కిల్ లో అక్రమ నిర్మాణం శరవేగంగా జరుగుతుంది.ఈ అక్రమ నిర్మాణంపై చర్య తీసుకోవాలని పలుమార్లు అధికారులకు విన్నవించుకున్న పడచెవిన పెడుతున్నారు.పేదవాడు రోడ్డుపైన పల్లిలు అమ్ముకుంటే మున్సిపల్ అధికారులు ఆ బండిని తొలిగిస్తారు.ఇక్కడ చూసినట్లయితే అదనంగా 2 ఫ్లోర్స్ నిర్మించిన కూడా ఎందుకని చర్య తీసుకోవడం లేదో సమాధానం చెప్పండి.ఇలాంటి అక్రమ నిర్మాణాలు కట్టడం వలన భూగర్భ జలాలు ఎండిపోయి భవనాలు కూలిపోయే ప్రమాదం ఉంది.గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అక్రమ నిర్మాణాలు సహించేది లేదని చెప్పిన కూడా అక్రమ నిర్మాణాలు జరుగుతూనే ఉన్నాయి. కావున మా ఇట్టి ఫిర్యాదును అనుసరించి పైన పేర్కొన్న అక్రమ నిర్మాణాన్ని తనిఖీ చేసి టి.ఎస్. బి పాస్ చట్టం ప్రకారం వెంటనే చర్యలు తీసుకునేల ఆదేశాలు జారిచేయలని అలాగే అక్రమ నిర్మాణాలు విషయంలో నిర్లక్ష్యం వహిస్తూ అవినీతికి పాల్పడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులను విచారించి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

# అక్రమక్రమల గూండెలో రైలు పరుగేతీస్తున్న హైడ్రా..



**-రెచ్చగొట్టి శునకానందం పొందుతున్న బిఆర్ఎస్ నేతలు**

**-పదేళ్ల బిఆర్ఎస్ నిర్లక్ష్యంతోనే జలమయమవుతున్న జంట నగరాలు**

**- గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్**

**గజ్వేల్ సెప్టెంబర్ 24(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

హైడ్రా ప్రయోగంతో జంట నగరాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తుండగా, మంచిని జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నేతలు రాజకీయ లబ్ధి కోసం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ శునకానందం పొందుతున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ చిన్నపాటి వర్షానికి జంటనగరాలు జలమయం అవుతుండగా, ఆ పాపం రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన కేసీఆర్ కే తగులుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ మంత్రిగా ఉన్న కేటీఆర్ అక్రమ కబ్జాలకు నోటీసులు ఇచ్చి దండుకోగా, ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కబ్జాలు, అక్రమార్కుల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పై దుమ్మెత్తి త్తిపోస్తున్నట్లు విమర్శించారు. అయితే వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను కొల్లగొట్టిన బిఆర్ఎస్ పార్టీ నేతలు ఆత్మ రక్షణలో పడి ప్రజలను రెచ్చగొడుతూ తప్పుదారి పట్టిస్తున్నట్లు తెలిపారు. అలాగే వైద్యం, సాగునీరు తదితర అంశాలపై మాజీ మంత్రి హరీష్ రావు, కేటిఆర్ ఆరోపణలు సిగ్గుచేటని, తామేదో రాష్ట్రాన్ని ఉద్ధరించినట్లు బిల్డప్ ఇవ్వడం తగదని నిలదీశారు. రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను దిక్కులేని వారు చేయగా, ప్రజలు వారి అవినీతి అక్రమాలను గ్రహించి బుద్ధి చెప్పినప్పటికీ సిగ్గు రాలేదని అన్నారు. ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాలతో జరిగిన నష్టాలను సైతం కాంగ్రెస్ ఖాతాలో వేస్తున్నట్లు ఎద్దేవా చేశారు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ భూములు, సహజ వనరుల సంరక్షణకు హైడ్రాను గ్రామాలకు విస్తరించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీకి అధికారకాంక్ష తప్ప మరోటి లేదని, అయితే వారి హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై దర్యాప్తు వేగవంతం చేసినందునే అసత్య ఆరోపణలు చేస్తూ కార్యకర్తలను రెచ్చగొట్టి చెప్పు చేతుల్లో ఉంచుకుంటుడగా, ప్రజలు మాత్రం వారి మాటలను విశ్వసించడం లేదని వివరించారు.

## నియోజకవర్గ అభివృద్ధి కోసం తనముందస్తు ప్రణాళికలతో కార్యాచరణ



**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,24,(మన వార్త)**

నియోజకవర్గ అభివృద్దే నా ప్రథమ కర్తవ్యం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌పేట్ బషీరాబాద్ లోని క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల పరిధిలో 93 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించడంతో పాటు 46 కోట్లతో చేపట్టనున్న పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.లింక్ రోడ్లతో ట్రాఫిక్ సమస్య పరిష్కారంనగరంలో ట్రాఫిక్ రద్దీని పరిష్కరించడంలో భాగంగా నియోజకవర్గంలో చేపడుతున్న లింక్ రోడ్ల నిర్మాణ పనులలో భాగంగా భూదేవి హిల్స్ నుంచి లెనిన్ నగర్,సూరారం జంక్షన్ నుంచి మెట్కానీగూడ మీద ఉషా ముల్లపూడి చౌరస్తా వరకు, స్కందానగర్ నుంచి రాజీవ్ గాంధీ నగర్ వరకు,ఫాక్స్ సాగర్ రోడ్డు, హెచ్ఆర్డిసిఎల్ తో సమన్వయం చేసుకుంటూ లింకు రోడ్డు పనులను చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి. రహదారుల అభివృద్ధి నియోజకవర్గ అభివృద్ధికి సూచిక రోడ్ల అభివృద్ధికై ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో జలమండలి శాఖ వారు పూర్తిచేసిన డ్రైనేజీ,తాగునీటి సరఫరా పైప్లైన్ రోడ్,రోడ్లను గమనించి వాటిని గుర్తించి తక్షణమే అక్కడ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆ శాఖతో సమన్వయ పరుచుకుంటూ ముందుకు వెళ్లాలని,రోడ్ల అభివృద్ధితోనే నియోజకవర్గ అభివృద్ధి సూచిస్తుందని నియోజకవర్గంలోని ముఖ్య దారులైన జగద్గిరిగుట్ట - షాపూర్ నగర్ పైప్ లైన్ రోడ్డు విస్తరణను 80 ఫీట్లకు విస్తరించదాంతో పాటు రోడ్డులో 30 ఫీట్ల కల్వర్టు నిర్మాణానికై ప్రణాళికలు రూపొందించాలని,సుభాష్ నగర్ పైప్ లైన్ రోడ్డు,కుత్బుల్లాపూర్ గ్రామం రోడ్డు త్వరగా చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఈఈలు లక్ష్మీ గణేష్,కిష్టప్ప,డిఈ రూపాదేవి,పాపమ్మ,శిరీష,ఏఈలు మల్లారెడ్డి,కల్యాణ్, తిరుపతి,స్వాతి,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్...



**సైదాపూర్ సెప్టెంబర్ 24(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**

స్వచ్ఛతాహి సేవ ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం రోజు వెన్నంపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు .విద్యార్థులంతా ఉత్సాహంగా పాల్గొని స్వయంగా వంటలు తయారు చేశారు .ఇందులో భాగంగా విద్యార్థి నాయకులుగా ఎం. అమూల్య, జి .పరిమిత ,ఎం. సహజ శ్రీ, కంది సింధు ప్రియా ఆధ్వర్యంలో రుచికరమైన వంటలు చేసి ఉపాధ్యాయులకు, తోటి విద్యార్థులకు వడించారు . ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కేతరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ యొక్క ప్రతిభను అన్ని రంగాలలో చూపించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయ గోపాల్ సింగ్ ,వి. ప్రవీణ్ కుమార్ ,ఎం. సత్య , జయప్రద, పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా దినోత్సవ వేడుకలు...




**సైదాపూర్ సెప్టెంబర్ 24(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**

మంగళవారం రోజు సైదాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ మహేంద్ర కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు సామాజిక సేవా అలవార్చుకోవాలని మానవ సేవయే మాధవ సేవా అని తెలిపారు, మరియు జాతీయ సేవా ప్రోగ్రాం అధికారి పి. రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు స్వప్రయోజనం కోసము కాకుండా సమాజం పట్ల బాధ్యత, సేవా గుణం పెంపొదించుకోవాలని సూచించారు. మంగళవారం రోజు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శశిధర్ శర్మ భాస్కర్ రాజు రవి శ్రీ కృష్ణప్రసాద్ రాజశేఖర్ వినయ్ సుజాత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

## కుత్బుల్లాపూర్ సిసి రోడ్ నిర్మాణానికి 28 లక్షలు మంజూరు



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్, 24, (మన వార్త)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ 128 డివిజన్ లోని భగత్ సింగ్ నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 28 లక్షలు మంజూరు చేయించి ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పండరి రావు, బల్ రెడ్డి, నాగా రాజు, సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, శివ మరియు మహిళ నాయకురాలు అంజలి యాదవ్, రజిని తదితరులు పాల్గొన్నారు.

## అధిష్టాన నిర్ణయమే శిరోధార్యం...



**గంభీరావుపేట సెప్టెంబర్ 24 మన వార్తా ప్రతినిధి**
గంభీరావుపేట మండల కేంద్రంలో మంగళవారం రోజున గంభీరావుపేట పట్టణ శాఖ అధ్యక్షుడు పాపగారి రాజు గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పట్టణ శాఖ అధ్యక్షుడు పాపగారి రాజుగౌడ్ మరియు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పంతం సురేష్ మాట్లాడుతూ నిన్నటి రోజున కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేని నాయకులు సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో పత్రిక సమావేశం నిర్వహించి నిస్వార్ధపరుడైన గెలుపోటములతో సంబంధం లేకుండా సిరిసిల్ల నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటూ గడిచిన 20 సంవత్సరాల నుంచి సిరిసిల్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి గురించి అహర్నిశలు కృషి చేస్తున్న కేకే మహేందర్ రెడ్డి గారిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ మరి ఇటువంటి వ్యాఖ్యలు చేసిన నాయకులపై క్రమశిక్షణ చర్యల కింద పార్టీ నుండి శాశ్వతంగా బహిష్కరించాలని డిమాండ్ చేశారు నిన్నటి రోజున మాట్లాడిన నాయకుడు తిరుపతి గౌడ్ ఏనాడు కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం పాటుపడలేదని దుయ్యబట్టారు కేవలం స్వార్ధ రాజకీయాల కోసం అక్కసుతో కాంగ్రెస్ పార్టీ నాయకులపై అవాకులు చావాకులు పేల్చారని ఇలాంటి వ్యాఖ్యలు మరోసారి పునరావృతం అయితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు ఇట్టి పత్రికా సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బీసీ సెల్ మండల అధ్యక్షుడు గుర్రం రాజుగౌడ్, ఎలుక రాజుమహ్మద్, ఆజాం, జంగం రాజు, ఏడబోయిన ప్రభాకర్, రాజనర్సు విఠల్ నాయక్, బలరాం రెడ్డి, సంతోష్ గౌడ్, రామచంద్రారెడ్డి, బాల్ రెడ్డి, యాదుల నాంపల్లి, మహేష్, కుమ్మరి శంకర్ రాజుపేట లచ్చయ్య, సంతోష్ గౌడ్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మహిళలు పారిశ్రామికవేత్తలుగా తయారు కావాలి



**-హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**
**-ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ ను ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే**

**హసన్ పర్తి సెప్టెంబర్ 24 (మన వార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్):** మహిళలు పారిశ్రామికవేత్తలుగా తయారు కావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మంగళవారం హసన్ పర్తి మండల కేంద్రంలోని ఇందిరా మహిళ శక్తి ద్వారా లబ్ధిపొంది జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ సహాయ సహకారంతో కావేరి గ్రామైక్య సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్నేహ క్యాంటీన్ ను కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం 2024-25 వార్షిక బడ్జెట్‌లో మహిళా సాధికారికతకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది. వారి కోసం బడ్జెట్‌లో వినూత్న పథకాలను ప్రభుత్వం ప్రతిపాదించింది. మహిళలను వ్యాపార, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో 'ఇందిరా మహిళా శక్తి' పథకానికి రూపకల్పన చేసింది. ఈ పథకం ద్వారా 63 లక్షల మంది మహిళలకు లబ్ది చేకూరాలనేది ప్రభుత్వం లక్ష్యం. ఇందుకోసం స్త్రీ నిధి ఏర్పాటు, బ్యాంకులతో అనుసంధానం సహా వివిధ మార్గాల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేయనున్నారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఏటా 5,000 గ్రామీణ సంఘాలకు ప్రాంతీయ స్థాయి సమాఖ్యలకు లబ్ది చేకూరే విధంగా కార్యాచరణ చేపడుతుంది. వచ్చే ఐదేళ్లలో వీటిని 25,000 సంస్థలకు విస్తరింపచేయడానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ-డిఆర్డిఓ నాగపద్మజ, ఎపిడి సుదీర్, తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, సెర్ప్-డిఆర్డిఏ డీపీఎం ప్రకాష్, అనిల్ కుమార్, దాసు, ఏపీఎం లు ప్రభాకర్, రవీందర్, దేవానందం, కమ్యూనిటీ కోఆర్డినేటర్స్ దుర్గం అనురాధ, అరుణ, సదానందం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగేళ్లపల్లి తిరుపతి, మండల సమాఖ్య ప్రతినిధులు రమ్య, అనిఫా, మాదవి, వివోఏ లు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎన్నికైన కిడ్స్ కాన్వెంట్ స్కూల్ టీచర్స్



**వేములవాడ సెప్టెంబర్ 24 ( మా వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
వేములవాడ, ట్రస్మా ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను కరీంనగర్ లోని పద్మనాయక కల్యాణ మండపంలో ఏర్పాటు చేశారు వేములవాడకు చెందిన కిడ్స్ కాన్వెంట్ స్కూల్ టీచర్స్ ముగ్గురు శ్రీదేవి టీచర్, మమత టీచర్, సాయి సర్ లకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కు ఎన్నిక కావడం జరిగింది వీరికి ట్రస్మా అధ్యక్షులు శేఖర్ గారి చే సన్మానము ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధానం చేయడం జరిగింది కిడ్స్ కాన్వెంట్ స్కూల్ టీచర్స్ కి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉంది అని కరస్పాండెంట్ నరాల దేవేందర్, ప్రిన్సిపాల్ ధరక్షన్ వసూపియా అభినందించారు

## మంత్రి పొన్నం ప్రభాకర్ కి పాలాభిషేకం చేసిన మండల కాంగ్రెస్ కార్యకర్తలు....



**సైదాపూర్ సెప్టెంబర్ 24 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**
సైదాపూర్ మండలం పెరకపల్లి గ్రామపంచాయతీ కి ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా పెరిక పల్లి నుండి బొమ్మనపల్లి మార్గంలో గల చిలకల వాగు బ్రిడ్జి నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ నాయకులు ముత్యాల మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేసి స్వీట్లు పంచుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొంత సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్టపల్లి కృష్ణయ్య పాల్గొని మాట్లాడుతూ పది సంవత్సరాలు భారాసా పార్టీ నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని వారు ఎద్దేవా చేశారు . నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్న అప్పటి ఎమ్మెల్యే పట్టించుకోలేదని వారు చెప్పారు. 9 నెలల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత మంత్రి ప్రభాకర్ దని తెలియజేశారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయిస్తారని వారు ఆశ భావం వ్యక్తం చేశారు ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవ సంబరాలు




**గంభీరావుపేట సెప్టెంబర్ 24 మన వార్తా ప్రతినిధి**
గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం దినోత్సవ వేడుకలను కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి వి విజయలక్ష్మి మేడం గారు ప్రారంభించారు కళాశాలకు చెందిన ఎన్ ఎస్ ఎస్ పి ఓ పాక. ధర్మపురి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు చేత ర్యాలీలు నిర్వహించారు ఈ ర్యాలీలో వాలంటీర్లు, విద్యార్థులు రక్తదాన మహాదానం, సమాజ సేవే లక్ష్యం, మూఢనమ్మకాలు నిర్మూలిద్దాం, పచ్చదనం పరిశుభ్రత, వంటి ప్లకార్డులతో, ఉత్సాహంగా ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ జాతీయ సేవా పథకం యొక్క ఆవిర్భావం దేశం ఆవశ్యకత గురించి వివరించారు విద్యార్థులంతా ఎన్ఎస్ఎస్ లో రిజిస్టర్ చేసుకొని ఎన్ ఎస్ ఎస్ యొక్క కార్యకలాపాలలో పాల్గొనడం వలన వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాల పెంపుదల . సాగరిక ఎన్ఎస్ఎస్ పై రాసిన తన కవితను చదివి వినిపించడం జరిగింది. అనంతరం గంభీరావుపేట మండల కేంద్రంలో ఉన్న అనాథాశ్రమం లోకి వెళ్లి అక్కడ ఉన్న వారిని పరామర్శించి, వారి బాగోగులను తెలుసుకొని పళ్ళు, ఫలాలు ఇవ్వడం జరిగింది. ఇలా రోజంతా ఇలాంటి జాతీయ సేవా పథకం కార్యక్రమాలతో గడిచింది. ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రభాకర్ గారు , వి. వాణి, డాక్టర్ వై ఆంజనేయులు, డాక్టర్ కే శ్రావణ్, డాక్టర్ ఆది విష్ణు, సుచరణ్, కృష్ణ ప్రసాద్, మహేష్, శైలజ, భార్గవి, దీపిక, శ్రీనివాస్, రాములు, జగన్నాథం తదితర అధ్యాపక, అధ్యాపకేతరబృందం, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మన వార్త దినపత్రిక ఎఫెక్ట్ స్పందించిన అధికారులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 24( మన వార్తా ప్రతినిధి )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ప్రారంభించాలి సెప్టెంబర్ 18 వ తారీఖున మన వార్త దినపత్రికలో వార్త ప్రచురించడం జరిగింది దీనిలో భాగంగా అధికారులు స్పందించి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగినది దీనిలో భాగంగా పలువురు రాజకీయ నాయకులు మేధావులు ప్రజలు వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు స్పందించి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు

## స్వచ్ఛత నే సేవ లో తమ వంతు పూర్తి చేసుకున్న రైల్వే అధికారులు




**జహీరాబాద్, సెప్టెంబర్ 24 ( మన వార్త):** దక్కన్ డెవలప్మెంట్ సొసైటి, కృషి విజ్ఞాన కేంద్రం సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛత నే సేవ కార్యక్రమంలో రైల్వే అధికారులు పాల్గొన్నారు. జహీరాబాద్ రైల్వే అధికారులు, సిబ్బంది రైల్వే స్టేషన్ ఆవరణలో ఉన్న చిత్తు కాగితాలను చీపురు కట్టలతో తొలగించారు. ఇంతటితో తాము కూడా స్వచ్ఛత నే సేవ కార్యక్రమంలో పాల్గొన్నామని తెలుపుతూ వారి వారి విధుల్లో చేరారు. ఈ కార్యక్రమంలో దక్కన్ డెవలప్మెంట్ సొసైటీ ప్రతినిధులు, రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

## నిత్య జన గణ మన ఆలాపన దేశానికే గర్వకారణం..



**-బీదర్ జైహింద్ సీనియర్ సిటిజన్ ఫోరం..**

**జమ్మికుంట, సెప్టెంబర్ 24( మన వార్త ప్రతినిధి):**
నిత్య జన గణన మన ఆలాపన దేశానికే గర్వకారణం అని బీదర్ వాసులు అన్నారు. జమ్మికుంట గాంధీ చౌరస్తాలో నిత్య జాతీయగీతం కార్యక్రమానికి హాజరైన కర్నాటక రాష్ట్రం బీదర్ వాసులు సీనియర్ సిటిజన్ ఫోరం హాజరై పట్టణ ప్రజలతో కలిసి నిత్య జాతీయ గీతం ఆలపించారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గ జమ్మికుంట లో ప్రతీ రోజు ఉదయం 8 గంటలకు కొనసాగుతున్న నిత్య జన గణ మన జాతీయ గీతా ఆలాపన పత్రిక మీడియా ద్వారా కర్ణాటక బీదర్ కు చెందిన జైహింద్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ వారు తెలుసుకొని జమ్మికుంట కు వచ్చి కార్యక్రమాన్ని వీక్షించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా బీదర్ వాసులు మాట్లాడుతూ తెలంగాణ సరిహద్దుల్లో తమ బీదర్ జిల్లా ఉంటుందని, తాము తెలుగు స్పష్టంగా మాట్లాడతామని తెలిపారు. నిత్య జాతీయ గీతం గురించి తెలుసుకునేందుకు తాము ఇక్కడకు వచ్చాం. ఉదయం 8గంటలకు అందరు ఒక దగ్గరికి చేరుకొని జాతీయ గీతం ఆలాపించడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ, రాజస్థాన్ లో మాత్రమే ఈ కార్యక్రమం నిర్విరామంగా జరుగుతుంది. బీదర్ లో కూడా నిత్య జాతీయ గీతం కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. జమ్మికుంట ప్రజల ఐక్యత దేశం అంతట విస్తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జైహింద్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు రామకృష్ణ మునిగల్, కార్యదర్శి , వీరభద్రప్పా, కోశాధికారి గంగప్ప , సభ్యులు మల్లికార్జున్ పాటిల్ , అరవింద్ కులకర్ణి, లింగప్ప టాగరే, జమ్మికుంట పట్టణ సీఐ రవి, పోలీస్ సిబ్బంది, డాక్టర్ రాజేశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ పి సి కార్మికులకు అండగా ఉంటాం...

**-ఎమ్మెల్యే కె ఆర్ నాగారాజు**



**హసన్ పర్తి సెప్టెంబర్ 24(మనవార్తప్రతినిధి కోడెపాకశ్రీకాంత్):**
65వ డివిజన్ ఎల్లాపూర్ లో లక్ష్మిప్రెస్టీస్ కాంక్రీట్ వర్క్స్ (ఎల్ పి సి) స్లీపర్ ఫ్యాక్టరీ కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని కార్మికులు ఎమ్మెల్యే నాగరాజు కు వినతి పత్రం ఐ ఎన్ టి సి కార్మికులు ఇవ్వడం జరిగింది ఎమ్మెల్యే వెంటనే స్పందించి స్థానికులను కంపెనీలో తీసుకునే విధంగా ఏర్పాటు చేస్తాం అన్నారు ఎల్ పి సి లో కార్మికులను స్థానికులమైన మేము కంపెనీలో కొన్ని సంవత్సరాల నుంచి పని చేసుకుంటూ మా భార్య బిడ్డలను పోషించుకుంటున్నాం అదే సమయంలో యాజమాన్యం ఒరిస్సా నుండి కార్మికులను తీసుకువచ్చారు అందులో చైల్డ్ లేబర్ ఉన్నవారు ఉన్నారు. కొంతమంది ఏజ్ అయిపోయిన వారు ఉన్నారు ఇలాంటి పరిస్థితిలో స్థానికులను ఎలాగైనా తీసివేయాలని మేనేజ్మెంట్ గణేష్. మరియు కాంట్రాక్ట్ కుమారస్వామి ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు అదే సమయంలో కార్మికులకు సంబంధించిన 30 కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉంది మమ్మల్ని కంపెనీలో గుర్తింపు కార్మికులుగా తీసుకోవాలని వారితో పాటు మాకు పీఎఫ్ కటింగ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు ప్రభుత్వ లేబర్ అధికారులు చైల్డ్ లేబర్ ను గుర్తించాలన్నారు. యాజమాన్యంపై కేసు పెట్టాలని నియోజకవర్గంలో ఉన్నటువంటి ఏకైక ఫ్యాక్టరీని కాపాడుకుంటామని కార్మిక నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో గోపన బోయిన సతీష్ తంగేళ్ళపల్లి మహేందర్ మర్రి శ్రీనివాస్ గుంపుల జైపాల్ రెడ్డి గంగారబోయిన విజయ్ కుమార్ నరిగే రమేష్ కొంగంటి కరుణాకర్ ఎలుక రాజు శ్రీనివాస్ రేనుకుంట్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు అండగా ఉంటా



**-ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**హన్మకొండ సెప్టెంబర్ 24(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):**వర్కింగ్ జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఇటీవల నగరానికి చెందిన ఆంధ్ర జ్యోతి డెస్క్ జర్నలిస్ట్ కర్ణకంటి రామకృష్ణాచారి గుండెకు కంతి ఏర్పడి తీవ్ర అనారోగ్య సమస్య వచ్చింది. హైదరాబాద్‌లోని నీమ్స్ ఆస్పత్రి వైద్యులు ఎంతో క్లిష్టమైన గుండె ఆపరేషన్‌ను(ఓపెన్ హార్ట్ సర్జరి) జరిపి, కంతిని తొలగించారు. కాగా, రామకృష్ణాచారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని , వైద్య ఖర్చుల వివరాలను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ వేముల నాగరాజు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సీఎంఆర్ఎఫ్ నుంచి లక్షా యాభై వేల రూపాయలను మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ వేముల నాగరాజు, కోశాధికారి బోళ్ల అమర్, వైస్ ప్రెసిడెంట్లు దుర్గాప్రసాద్, అల్లం రాజేశ్ వర్మ మంగళవారం కలిసి కృతజతలు తెలిపారు. జర్నలిస్ట్ కుటుంబానికి అండగా నిలిచినందుకు ఎమ్మెల్యే కు వారు ధన్యవాదలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నగరంలోని వర్కింగ్ జర్నలిస్ట్ లా కుటుంబాలకు సాయం చేసేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు.

## జీవో 25 రద్దుకై సంఘాలకతీతంగా ప్రైమరీ స్కూల్ టీచర్ల సమావేశం..



**జమ్మికుంట, సెప్టెంబర్ 24( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మండలంలోని ఎమ్మార్సీ నందు జమ్మికుంట మరియు ఇల్లందకుంట మండలాల్లో పనిచేస్తున్న ప్రైమరీ స్కూల్ టీచర్స్ మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. బడుగు బలహీన వర్గాల పిల్లలు వస్తున్న పాఠశాలలో 60 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు భోదించాలనే జీవో 25 ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ఐదో తరగతి వరకు ఐదు ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేయాలని,ప్రతి ప్రాథమిక పాఠశాలకు పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని,ఎస్ జి టీ లకు తక్షణమే ఈ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగించాలని ,నవంబర్ లో నిర్వహించే నాస్ పరీక్షల ఫలితాలపై కూడా ఈ జీవో ప్రభావం పడుతుందని అన్నారు. పిఆర్సి లో ఎస్ జి టీ లకు స్కూల్ అసిస్టెంట్లకు ఉన్న వ్యత్యాసాన్ని ఈ పి ఆర్ సి లో తొలగించి ఎగ్జిట్ లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గురువారం 25 తేదీన ఇల్లందకుంట ,జమ్మికుంట మండలంలోని ప్రైమరీ పాఠశాలలో పనిచేస్తున్న ప్రతి ఉపాధ్యాయుడు పాల్గొనే విధంగా కార్యాచరణను రూపొందిస్తామని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమిల్ల బలరాం ,దబ్బెట రవీందర్ ,ఏ. శ్రీనివాస్,ఎం. నాగరాజు, యం.డి రజాక్ పాషా ,జి .కుమారస్వామి డి .నాగరాజు,కే .సమ్మయ్య, విమ్ .శ్రీనివాస్, డి.దేవేందర్, ఎస్.సంపత్ ,బి .సారంగంఏ. రాజిరెడ్డి ,డి. సాంబయ్య, ఎస్.శ్రీధర్, జె.వీరస్వామి మొదలైన ఉ పాధ్యాయులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతిని విజయవంతం చేయాలి



**శంకరపట్నం,సెప్టెంబర్ 24(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
చాకలి ఐలమ్మ జయంతిని విజయవంతం చేయాలని రజక సంఘం మానకొండూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ నాంపెల్లి శంకరయ్య కోరారు. శంకరపట్నం మండల కేంద్రంలో రేపు జరగబోయే చాకలి ఐలమ్మ జయంతి వేడుకలకు అన్ని పార్టీల రాజకీయ నాయకులు,కుల సంఘాల నాయకులు,కుల బాంధవులు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## జమ్మికుంటలో యువకుడు ఆత్మహత్య

**జమ్మికుంట, సెప్టెంబర్24( మన వార్త ప్రతినిధి)**
కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో యువకుడు ఆత్మహత్య. జమ్మికుంట పట్టణ పరిధిలోని దుర్గా కాలనీకి చెందిన సాయికిరణ్ అనే యువకుడు తన భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపం చెంది, గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే దుర్గా కాలనీకి చెందిన కే మల్లేష్ కుమారుడు సాయి కిరణ్ గత మూడు నెలల క్రితం వరంగల్ కు చెందిన అమ్మాయిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. తన భార్య రెండు నెలల క్రితం పుట్టింటికి వెళ్ళింది. తనను కాపురానికి రావలసిందిగా పలుమార్లు సాయికిరణ్ ఫోన్ చేసినప్పటికీ తాను రాలేదు. దీంతో తీవ్రమైన స్థాపన చెందిన సాయికిరణ్ గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తండ్రి కే మల్లేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు.

# నూతన అధికారులు విధి నిర్వహణకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలి




**– ఫ్రెండ్లీ పోలీసింగ్ భావనను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి.**

**హైదరాబాద్ ఇన్చార్జ్ భాస్కర్ చారి, సెప్టెంబర్25,(మనవార్త)**
తెలంగాణ పోలీసు శాఖలో నూతనంగా ఎంపికై శిక్షణలో ఉన్న 56 మంది ట్రైనీ సబ్ ఇన్స్పెక్టర్ అధికారులకు కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో దిశానిర్దేశం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ ట్రైనీ సబ్ ఇన్స్పెక్టర్ అధికారులకు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు వ్యవస్థ యొక్క ప్రాధాన్యత, గొప్పదనాన్ని వివరించి, పలు విలువైన సూచనలు ఇచ్చారు. పోలీసు శిక్షణ జీవితంలో గొప్ప అవకాశం అని, శిక్షణ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, శిక్షణాధికారులు, అధ్యాపకులు నేర్పే అంశాలను శ్రద్ధాసక్తులతో నేర్చుకోవాలని సూచించారు. నూతన నేర న్యాయ చట్టాల పైన పూర్తి స్థాయి పరిజ్ఞానం, అవగాహన పెంచుకోవాలని, తద్వారా విధి నిర్వహణ సులభతరం అవుతుందని పేర్కొన్నారు. పోలీసు ఉద్యోగం ద్వారా సమాజంలో వివిధ వర్గాల ప్రజలకు సత్వర న్యాయం అందించే గొప్ప అవకాశం లభిస్తుందని, అది గొప్ప సంతృప్తిని ఇస్తుందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో నిబద్ధతతో వ్యవహరించాలని, పౌరసేవలకు అంకితం కావాలని, పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించాలని సూచించారు. ప్రజలతో మమేకమై పని చేయాలని, బాధితులు ధైర్యంగా స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసే విధంగా పని వాతావరణం ఉండాలని సూచించారు. సివిల్ వివాదాలకు దూరంగా ఉండాలని, పోలీస్ స్టేషన్కు వస్తే న్యాయం జరుగుతుందనే ఫ్రెండ్లీ పోలీసింగ్ భావనను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా పని చేయాలని, కింది స్థాయి సిబ్బందితో స్నేహపూర్వకంగా మెలగాలని, కలసికట్టుగా పని చేస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ ఇందిర, ఎసిపి నరేందర్ గౌడ్, ఎసిపి రమేష్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కేటీఆర్ అసంబద్ధ వ్యాఖ్యలకు కూనంనేని ఖండన




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 24( మన వార్తా ప్రతినిధి )**
భద్రాద్రి కొత్తగూడెం ఇటీవల సింగరేణ కార్మికుల లాభాలకు వాటా హొసంబంధించి హొప్రభుత్వంపై విమర్శ చేసే క్రమంలో సిపిఐ, ఎఐటియుసి బాధ్యత వహించాలని కేటిఆర్ చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టిన హొసింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కూనంనేని సాంబశివరావు, అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య. హొటిఆర్ఎస్ ప్రభుత్వం ఏమి చేసిందో, ఈ ప్రభుత్వం కూడా అదే చేసిందని, టిఆర్ఎస్ ప్రభుత్వం పాక్షికంగా కార్మికులకు వాటాలను పంచారని అన్నారు. హొహైదరాబాద్ మగ్దూంభవన్ మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా, కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. బాలమల్లేష్, సింగరేణిలో గు ర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్యతో కలిసి కూనంనేని సాంబశివరావు మీడియా సమావేశంలో మాట్లాడారు. హొ2023-24 సంవత్సరం పూర్తి లాభం 4701 కోట్లు కాగా హొ2412 కోట్ల నికర లాభాల నుండి 33 శాతం ఇచ్చారని అన్నారు. అయితే కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలం నుండి కూడా ఇదే తంతు జరుగుతున్నదని అన్నారు. హొటిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వున్నపడు హొ2018-19 మొత్తం లాభాలు 2822.48 కోట్లు కాగా నికర లాభం 1822.91 కోట్ల నుండి కార్మికులకు వాటా ఇచ్చారని. కొన్ని చెరువులను పూడ్చి పేదలకు విక్రయించారని, ఎంఆర్ నుంచి సర్టిఫికెట్ కూడా తీసుకున్నారని, అటువంటి పేదల నుంచి డబ్బులు తీసుకుని కొనుగోలు చేశారని, 80 శాతం మంది పేదలపైన వేటు పడుతుందని ,వారు బాధపడుతున్నారని తెలిపారు. బ్యాంక్ అప్పులతో ఇళ్లు తీసుకున్నారని, ఏడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీలంకలో మార్క్సిస్ట్ జనతా విముక్తి పేరమూన పార్టీ నాయకుడు అనుర కుమార దిసనాయకే ఆ దశ అధ్యక్షునిగా ఎన్నికయ్యారని, నేపాల్ కమ్యూనిస్టు పార్టీ జర్మనీ, జపాన్ దేశాల్లో కూడా కమ్యూనిస్టు పార్టీ గెలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అందరూ ముందుకొచ్చి,ప్రజలకు విశ్వాసం కలిపిస్తే ఇక్కడా పత్ర్యామ్యాయ శక్తి ఎదిగే అవకాశం ఉన్నదని కూనంనేని తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి..



**జమ్మికుంట, సెప్టెంబర్ 24( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మండలం మరియు జమ్మికుంట పట్టణంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇంటివద్దకే వెళ్లిహుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అందచేశారు. జమ్మికుంట పట్టణం 30 వార్డులలో జమ్మికుంట మండలంలో జగ్గయ్యపల్లి, పెద్దంపల్లి, మాచనపల్లి, మడిపల్లి, శాయంపేట, నాగంపేట, తనుగుల, పాపక్కపల్లి, వావిలాల, నగురం, విలాసాగర్, బిజ్జిగిరి షరీఫ్, కోరపల్లి గ్రామాల్లోచికిత్స పొందిన బాధిత కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేశారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా, బీఆర్ఎస్ పార్టీతో కలిసి పోరాటానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణంలో 43 చెక్కులు 12,26,500 రూపాయల చెక్కులను,జమ్మికుంట మండలం పరిధిలోని గ్రామాలలో 45 చెక్కులు మొత్తం 10,75,000 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. చెక్కుల పంపిణీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాధితులకు ఆర్థిక భరోసా ఇవ్వడమే కాకుండా, ఆరోగ్యశ్రీ పథకం కింద అనారోగ్యంతో బాధపడుతున్న వారందరికీ మెరుగైన సేవలు అందించేలా నేను పని చేస్తా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, సొసైటీ చైర్మన్ సంపత్,కౌన్సిలర్లు, అర్బన్ అధ్యక్షుడు రాజ్ కుమార్,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మరియు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల అభివృద్ధి అత్యంత కీలకం..



**-నేషనల్ హైవేస్ రీజినల్ ఆఫీసర్ కి జాతీయ రహదారుల అభివృద్ధి పై వినతి పత్రాలు అందజేసిన ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**-మెరుగైన రవాణా సౌకర్యాలు ఉన్నపుడే అభివృద్ధి సుగమం అవుతుంది**

**-వరంగల్ పార్లమెంట్ పరిధిలోని జాతీయ రహదారుల అభివృద్ధి పై ద్రుష్టి సారించిన ఎంపీ డా. కడియం కావ్య**

హనుమకొండ సెప్టెంబర్ 24(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):అభివృద్ధిలో జాతీయ రహదారుల పాత్ర అత్యంత కీలకమని మెరుగైన రవాణా వ్యవస్థ కలిగినప్పుడే అభివృద్ధి సాధ్య పడుతుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హైదరాబాద్ లోని నేషనల్ హైవేస్ కార్యాలయంలో రీజినల్ ఆఫీసర్ శివ శంకర్ ని కలిసి వరంగల్ పార్లమెంట్ పరిధిలోని జాతీయ రహదారుల అభివృద్ధికి సంబంధించిన వినతి పత్రాలను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తో కలిసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య అందజేశారు. ఈ సందర్భంగా రీజినల్ ఆఫీసర్ శివ శంకర్ కి పలు సమస్యలను ఎంపీ డాక్టర్ కడియం కావ్య వివరించారు. అందులో నేషనల్ హైవే 163 హైదరాబాద్ నుండి భూపాలపట్నం జాతీయ రహదారి లో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని నిడిగొండ, చాగల్, స్టేషన్ ఘనపూర్, చిన్న పెండ్యాల, కరుణపురం వరకు సర్వీస్ రోడ్డును పొడగించాలని కోరారు. ఆయా గ్రామాలకు అను సంధానంగా సర్వీస్ రోడ్డు లేనందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చిన్న పెండ్యాల గ్రామ పరిధిలో సెంట్రల్ లైటింగ్ లేనందున ట్రాఫిక్ సమస్యలతో పాటు రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని తెలిపారు. అలాగే సర్వీస్ రోడ్ల ఏర్పాటును పరిశీలించి ప్రతిపాదనలు నేషనల్ హైవే అథారిటీ కి పంపిస్తామని తెలిపారు. అలాగే వరంగల్, ఖమ్మం నాలుగు లైన్ల జాతీయ రహదారిగా అభివృద్ధి చేయడానికి సంబంధించిన ప్రతిపాదనలు సైతం నేషనల్ హైవే అథారిటీ కి పంపిస్తామని వెల్లడించారు. భూపాలపల్లి బైపాస్ రోడ్డు 660కోట్లతో మంజూరు అయి టెండర్ దశలో ఉందని, వీలైనంత తొందరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ దుర్గా ప్రసాద్, ఎన్ హెచ్ ఏ ఐ అధికారులు తదితరులు పాల్గొన్నారు.